ప్రజాశక్తి

మంగళవారం 25 ఏప్రిల్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

బిజెపిని నమ్మితే బతుకులుండవు

సభకు హాజరైన జనం, మాట్లాడుతున్న కె.రామకృష్ణ (ఇన్‌సెట్)

- ప్రజల మధ్య చిచ్చుపెట్టే ఆ పార్టీని సాగనంపాలి
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు
- కష్ట జీవులు ఉన్నంత కాలం కమ్యూనిస్టులుంటారు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ
- మంగళగిరిలో ప్రచారభేరి ముగింపు బహిరంగ సభ

ప్రజాశక్తి - మంగళగిరి

దేశ ప్రజల మధ్య చిచ్చులు పెడుతున్న బిజెపిని సాగనంపాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం-దేశాన్ని కాపాడుకుందాం పేరుతో మంగళగిరి పట్టణంలో సిపిఎం, సిపిఐ పట్టణ కమిటీల ఆధ్వర్యంలో ప్రచారభేరి ముగింపు సందర్భంగా బహిరంగ సభను పట్టణంలోని ఆటో నగర్‌లో సోమవారం నిర్వహించారు. సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అధ్యక్షత వహించారు. బివి రాఘవులు మాట్లాడుతూ బిజెపిని నమ్మితే రాజకీయ పార్టీలకే కాకుండా ప్రజలకు బతుకు లేకుండా చేస్తుందని అన్నారు. ఫెడరలిజంపై కేంద్ర ప్రభుత్వం దాడి చేస్తోందని, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. దేశానికి చేటుతెచ్చే ఈ విధానాలపై ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర ▶ 2లో



సర్పంచ్‌ను అభినందిస్తున్న కలెక్టర్, జెసి

సంస్కరణలతో పంచాయతీల్లో సుపరిపాలన : గుంటూరు కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన సంస్కరణల వల్ల పంచాయితీ స్థాయిలో అభివృద్ధి, మౌలిక సౌకర్యాల కల్పనతో ప్రజలకు సుపరిపాలన అందించటానికి అవకాశం ఏర్పడిందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయిలో జాతీయ పంచాయితీ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం గ్రామ స్థాయిలో మెరుగైన పౌరసేవలు అందించటానికి 11 మంది యువ ఉద్యోగులతో సచివాలయ వ్యవస్థను, రైతులకు అవసరమైన సహాయం అందించటానికి ఆర్బీకేలు, ▶ 2లో

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

పర్యాటక ప్రాంతంగా పల్నాడును తీర్చిదిద్దాలి

- పార్కుల ఏర్పాటుకు భూమిని సేకరించండి
- అధికారులతో సమీక్షలో కలెక్టర్ శివశంకర్

2 లో

చంద్రబాబు పర్యటన ఇలా

మూడ్రోజులపాటు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో టిడిపి అధినేత సభలు

2 లో

మంగళగిరి-అమరావతి బస్సు పునరుద్ధరణ

ప్రజాశక్తి - తుళ్లూరు

రెండేళ్లుగా మంగళగిరి టు అమరావతి బస్సు రద్దయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి వచ్చిన కత్తెర సురేష్ కుమార్‌కు విషయం తెలియజేయడంతో ఆయన వెంటనే స్పందించారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సును పునరుద్ధరించేందుకు ఏర్పాట్లు చేశారు. కొన్నిచోట్ల రోడ్డు సరిగా లేకపోవడంతో తన సొంత నిధులు వెచ్చించి రోడ్డుకు మరమ్మతులు చేసి బస్సు రాకపోకలకు మార్గం సుగమనం చేశారు. దీంతో ఆ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తూ సురేష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



కార్తీక్ కు పురస్కారాన్ని అందజేస్తున్న గజల్ శ్రీనివాస్

జాషువా సేవా పురస్కార ప్రదానోత్సవం

ప్రజాశక్తి -తెనాలి

స్థానిక కొత్తపేట పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో ఆదివారం రాత్రి దుగ్గిరాలకు చెందిన మహాకవి గుర్రం జాషువా స్మారక కళాపరిషత్ 35వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జాషువా పురస్కార ప్రధానోత్సవ సభ జరిగింది. పురస్కారాన్ని ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్ చేతుల మీదుగా బాపట్ల జిల్లా కోడిపర్రు గ్రామానికి చెందిన కార్తీక్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నండూరి కార్తీక్‌కు అందించారు. కళాపరిషత్ వ్యవస్థాపకులు పెద్దిటి యోహాను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి టి. రామచంద్రయ్య, డాక్టర్ రంగిశెట్టి ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ రంగిశెట్టి రమేష్, జాషువా స్మారక కళాపరిషత్ బృందం పాల్గొన్నారు.

ఘనంగా ప్రమోషన్ డే

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పట్టణంలోని వివేకా స్కూల్‌ల్లో ప్రమోషన్ డే సెలబ్రేషన్స్ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వివేకా విద్యా చైర్మన్ ఆర్.వీరన్నారాయణ పాల్గొన్నారు. వివేకా ప్రిన్సిపాల్ సుకుమార్ మాట్లాడుతూ పిల్లలలో ఉత్సాహాన్ని పెంపొందించాడనికి ఇలాంటి కార్యక్రమాలు ప్రతీ ఏడాది జరుపుతామని ఆయన తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని వీక్షించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంస్కరణలతో పంచాయతీల్లో సుపరిపాలన : గుంటూరు కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

మెరుగైన వైద్యసేవలు అందించటానికి హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేస్తోందన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచటానికి అర్హతున్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలతో పాటు, ఇళ్లు లేని నిరుపేదలకు సొంతింటి స్థలంతో పాటు, ఇల్లు నిర్మించే కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం జెసి రాజకుమారి మాట్లాడారు. జిల్లాస్థాయిలో జాతీయ పంచాయితీ అవార్డులు సాధించిన సర్పంచులు డి.నాగపుణ్యేశ్వరరావు (అత్తోట), కొల్లి రజని (బొమ్మువానిపాలెం), శ్రీనివాసరావు (కుంచవరం), రావెల శైలజ (రావెల), చిమటా వెంకటేశ్వర్లు (ముక్కామల), పంచాయతీ సెక్రటరీ షరీఫ్ (లచ్చన్నగుడిపాడు)ను కలెక్టర్, జెసి సత్కరించి ధ్రువపత్రాలు అందించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతి అధికారి కేశవరెడ్డి, జెడ్పి సిఇఒ మోహనరావు, పంచాయితీ రాజ్ ఎస్ఇ బ్రహ్మయ్య, ఆర్‌డబ్ల్యూయు ఎస్ఇ సురేష్, ఎంపిడిఒలు, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతంగా పల్నాడును తీర్చిదిద్దాలి

- **పార్కుల ఏర్పాటుకు భూమిని సేకరించండి**
- **అధికారులతో సమీక్షలో కలెక్టర్ శివశంకర్**

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్ది, అభివృద్ధి చేసేందుకు సమగ్ర చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ చెప్పారు. పర్యాటక రంగం అభివృద్ధిపై కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల అధికారుల, ప్రత్యేకాధికారులతో కలెక్టర్ సోమవారం సమీక్షించారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో పార్కుల ఏర్పాటుకు అవసరమైన భూమిని వెంటనే సేకరించాలని ఆదేశించారు. చెత్త సేకరణ కోసం ఇచ్చిన బయో మైనింగ్ ప్రాజెక్టు పనులపై వివరాలు అడిగారు. చెత్తను వెంటనే తరలించి, పార్కుకు అవసరమైన స్థలాన్ని సిద్ధం చేయాలని, లేకుంటే స్థానిక కాంట్రాక్టర్లకు అవకాశం కల్పించాలని సూచించారు. పట్టణానికి సమీపంలోని చెరువులను సుందరీకరించి, పార్కులుగా తీర్చిదిద్దేందుకు భూసేకరణ వెంటనే చేపట్టాలన్నారు. ఇస్సపాలెం, కత్తువ చెరువుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పారిశుధ్య పనులు పకడ్బందీగా జరగాలని, దీనిపై అధికారులు ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ప్రధాన రహదారులు, పార్కుల గోడలకు, ప్రైవేటు గోడలకు రంగులు వేయడానికి ప్రణాళికలను పంపించాలన్నారు. అమరావతిలో ధ్యాన బుద్ధ ప్రతిమ ఎదురుగా ఏర్పాటు చేసిన టెంపుల్ టూరిజం, ప్రసాదం పథకాల నిధుల ద్వారా కన్వెన్షన్ సెంటర్, పార్కు, మ్యూజికల్ వాటర్ ఫౌంటెన్ సందర్శనను ప్రారంభించారా? అని ప్రశ్నించారు. వెంటనే ఈ ప్రాంతాలకు వచ్చే పర్యాటకులకు టికెట్ కేంద్రాలను ఏర్పాటు చేసి వారం రోజుల్లో అవకాశం కల్పించాలని చెప్పారు. సమీపంలో ఉన్న నూనె గుండం చెరువు అభివృద్ధికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులో బోటింగ్ నిర్వహణ, వాకింగ్ ట్రాక్, సందర్శకులు ఆహ్లాదంగా గడిపే కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. కొండవీడు కోట అభివృద్ధి కోసం అటవీ శాఖ, పర్యాటక శాఖ, రవాణా శాఖల అధికారులు కలిసి సమన్వయంతో పర్యాటక అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాల రూపకల్పన చేయాలన్నారు. వేసవిలో ఆహ్లాదకరమైన ప్రాంతాల్లో పర్యటించే విధంగా నివేదికలను ఇవ్వాలని, కార్యకలాపాలను వారంలో ప్రారంభించాలని చెప్పారు. మంగళగిరి ప్రాంతం నుంచి కొండవీడు కోట చెంఘీజ్ ఖాన్ టెంపుల్, కోటప్పకొండ, మీదుగా చేజేర్ల వంటి పర్యాటక ప్రాంతాలకు బస్సులను ప్రత్యేకంగా ఏర్పాటుకు కలెక్టర్ ఆదేశించారు. నాగార్జున సాగర్ సందర్శనతో పాటు సాగర్ కుడి కాల్వ వెంట ఉన్న కాల్వకు రాంపు ఏర్పాటు చేయాలని, పార్క్ అభివృద్ధి చేసి మొక్కలను అందంగా తీర్చిదిద్దాలని చెప్పారు. ఇందుకోసం స్వయం సహాయక సంఘాల్లో ప్రతిభ ఉన్న వారిని గుర్తించి వారికి ఆదాయం పొందేలా అవకాశం కల్పించాలని సూచించారు. దాచేపల్లి మండలం గామాలపాడు వద్ద నాయకురాలు నాగమ్మ కాలంలో నిర్మించిన శివుని గుడిని అభివృద్ధి చేసేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కమిటి వేసి దాతల సహకారంతో పనులు చేయాలన్నారు. సమావేశంలో పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, డ్వామా పీడీ జోసఫ్ కుమార్, పర్యాటక శాఖ ఇన్‌ఛార్జి జిల్లా అధికారి బిజె.బెన్ని పాల్గొన్నారు.

షంషేర్‌ఖాన్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న సిహెచ్‌బాబురావు, ముప్పాళ్ల నాగేశ్వరరావు

మాట్లాడుతున్న పాశం రామారావు

కార్మికురాలి కుమారుడికి చెక్కును అందజేస్తున్న కమిషనర్

బిజెపిని నమ్మితే బతుకులుండవు

(మొదటి పేజీ తరువాయి)

కార్యదర్శి కె.రామకష్ణ మాట్లాడుతూ కష్టజీవులు ఉన్నంతకాలం కమ్యూనిస్టులు ఉంటారని, పేదల కోసం నిరంతరం పనిచేస్తారని అన్నారు. తొమ్మిదేళ్ల మోడీ పాలనలో దేశం ఆర్థికంగా చతికిలపడిందని విమర్శించారు. 2014కు ముందు ఉన్న ప్రధానులందరూ రూ.47 లక్షల కోట్ల అప్పు చేస్తే మోడీ ఒక్కరే రూ.కోటిన్నర లక్షల కోట్లు అప్పు చేశారని తెలిపారు. ప్రజలకు ఎన్నికలప్పుడు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డి పాలనా దుర్మార్గంగా ఉందన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా పాలిస్తున్నారని, దళితులపై దాడులు పెరిగిగాయని అన్నారు. రానున్న కాలంలో రాష్ట్రంలో అన్ని ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు, ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు కలిసి పని చేస్తారని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మాట్లాడుతూ బిజెపి, వైసిపి పాలనలో అభివృద్ధి కనబడడం లేదన్నారు. మోడీ, జగన్మోహన్‌రెడ్డి ఉమ్మడిగా ఉంటూ రాష్ట్రాన్ని దోచుకు తింటున్నారని విమర్శించారు. చెత్తపై పన్ను వేసిన ఘనత వైసిపికే దక్కుతుందని, విద్యుత్ ఛార్జీలను పెంచారని విమర్శించారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజా పోరాటాలను ఉధృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో 25 వేల మంది పేదలు ప్రభుత్వ భూముల్లో ఇళ్లేసుకుని నివాసం ఉంటున్నారని, వారికి పట్టాలివ్వకుంటే ఉధృత ఉద్యమాలు చేస్తామని అన్నారు. రాజధాని ప్రాంతంలో 5వేల టిడ్కో గృహాలు నిర్మించినా పేదలకు ఇవ్వలేదని విమర్శించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ మతోన్మాద బిజెపి విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు, లౌకికశక్తులు సంఘటితమై ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సి ఉందని అన్నారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య మాట్లాడుతూ మంగళగిరి పరిసర ప్రాంతాల్లో సిపిఎం, సిపిఐ ప్రజా ప్రతినిధులుగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధిని వివరించారు. సభలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, ఎం.రవి, సీనియర్ నాయకులు జెవి రాఘవులు, జొన్న శివశంకర్‌రావు, తాడేపల్లి పట్టణ, రూరల్ కార్యదర్శులు బి.వెంకటేశ్వర్లు, డి.వెంకటరెడ్డి, దుగ్గిరాల మండల కార్యదర్శి జె.బాలరాజు, మంగళగిరి నాయకులు వి.వి జవహర్లాల్, నాయకులు బి.కోటేశ్వరి, పి.బాలకృష్ణ, సిపిఐ నాయకులు కె.కాశియ్య, జె.జాన్‌బాబు, చిన్ని సత్యనారాయణ, పి.నాగేశ్వరరావు, వై.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. తొలుత ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గేయాలను ఆలపించారు. సిపిఎం పట్టణ నాయకులు షంషేర్ ఖాన్ చిత్రపటానికి సిహెచ్ బాబురావు, ముప్పాళ్ల నాగేశ్వరరావు పూలమాలలేసి నివాళులర్పించారు.

మాట్లాడుతున్న జంగాల అజయ్‌కుమార్

కార్మికురాలి కుటుంబానికి రూ.2 లక్షల పరిహారం

ప్రజాశక్తి -గుంటూరు

నగరపాలక సంస్థలో కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని, కార్మికులకు అందాల్సిన పరిహారం వెంటనే అందిచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నగర నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రజారోగ్య విభాగం, 19వ డివిజన్‌లో ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తూ ఇటీవల మరణించిన జె.మేరి కుటుంబానికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును అందజేశారు. మేరీ కుమారుడు డానియేల్ చెక్కును అందుకున్నారు.

చంద్రబాబు పర్యటన ఇలా

మూడ్రోజులపాటు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో టిడిపి అధినేత సభలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మంగళ, బుధ, గురువారాల్లో గుంటూరు, పల్నాడు జిల్లాలో పర్యటించనున్నారు. మంగళవారం సాయంత్రం 5.45 గంటలకు ఉండవల్లి నుంచి వైకుంటపురం వరకు రోడ్డు మార్గంలో వస్తారు. సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు అమరావతిలో రోడ్ షో నిర్వహిస్తారు. 8 గంటల నుంచి 9 గంటల వరకు డొంకల జంక్షన్ రోడ్డులోని జైల్‌సింగ్ నగర్‌లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం రాత్రికి అమరావతిలోనే బస చేస్తారు. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు అమరావతి నుంచి రోడ్ షోగా సత్తెనపల్లి వెళతారు. రాత్రి 7.15 గంటల నుంచి 8.45 గంటల వరకు సత్తెనపల్లిలో జరిగే బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు. అనంతరం శ్రీవెంకటేశ్వర గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో బస చేస్తారు. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు సత్తెనపల్లిలో బయలుదేరి సాయంత్రం 5 గంటలకు మేడికొండూరు చేరుకుంటారు. ఆరున్నర గంటల వరకు మేడికొండూరులో పర్యటిస్తారు. ఆరున్నర గంటల నుంచి 8 గంటల వరకు బహిరంగ సభలో పాల్గొంటారు. రాత్రి 9.30 గంటలకు ఉండవల్లికి చేరుకుంటారు. ఇదిలా ఉండగా చంద్రబాబు పర్యటన సందర్భంగా పలు ప్రాంతాల్లో టిడిపి శ్రేణులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను అధికారులు తొలగిస్తున్నారు. కొన్నిచోట్ల పోటాపోటీగా వైసిపి నాయకులు కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీంతో గ్రామాల్లో రాజకీయ ఉద్రిక్తతలు తలెత్తుతున్నాయి.

తెలుగు భాష సంస్కృతుల పరిరక్షణ ప్రభుత్వాల కర్తవ్యం

ప్రజాశక్తి-గుంటూరు

సామాజిక విలువలతో కూడిన మానవీయ సమాజం ఏర్పడాలంటే ఆధునిక విద్యాబోధనలో రేపటి తరాన్ని తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వాలు, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, భాషా సంస్కృతుల పరిరక్షణకు తొలి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆలిండియా ఘంటసాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక రాజీవ్‌గాంధీ నగర్ వెంకటేశ్వర పబ్లిక్ స్కూల్‌లో ఆలిండియా ఘంటసాల చైతన్య వేదిక, జన విజ్ఞాన వేదిక, స్టెప్, ప్రగతి నారీశక్తి, అవగాహన సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 'మానవుడే మహనీయుడు' అంశంతో ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా 'ప్రపంచీకరణ ప్రభావం–తెలుగు భాష, సంస్కృతుల పరిరక్షణ– ప్రజలు, ప్రభుత్వాల కర్తవ్యం' తదితర అంశాలపై విద్యావంతులు, మేధావులతో చర్చ గోష్టి నిర్వహించారు. కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రత్యూష సుబ్బారావు, సెంటర్ ఫర్ సోషల్ సైకాలజీ వ్యవస్థాపకులు డాక్టర్ నూతలపాటి అరవింద, చైతన్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి తనికెళ్ళ పార్థసారథి, పొట్లూరి దేవి పాల్గొన్నారు.

నృత్య కళాకారిణిని అభినందిస్తున్న వెంకటేశ్వరరెడ్డి తదితరులు

మతోన్మాద బిజెపిని గద్దె దింపాలి

ఏటి అగ్రహారం సభలో సిపిఎం నగర కార్యదర్శి కె.నళినికాంత్

ప్రజాశక్తి-గుంటూరు

బిజెపికో హటావో, దేశ్‌కి బచావో నినాదంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరశిస్తూ సిపియం, సిపిఐ సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రచారభేరి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఏటి అగ్రహారంలో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం బోరింగ్ బొమ్మ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. సభలో సిపియం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ మాట్లాడుతూ ప్రజలపై భారాలు మోపుతూ, సంపన్నులకు దేశాన్ని దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వాని గద్దె దించటానికి ప్రజలు ఐక్యం కావాలన్నారు. స్టీల్ ప్లాంట్‌ను అమ్మాలని చూస్తున్నారని, లాభాల్లో ఉన్న ఎల్ఐసి ఆస్తులను అదానికే అప్పగించటానికి సిద్ధపడటం అన్యాయమన్నారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కోటా మాల్యాద్రి, సిపియం నగర కార్యదర్శివర్గ సభ్యులు బి.ముత్యాలరావు, నగర కమిటీ సభ్యులు బి.సత్యనారాయణ, షేక్.ఖాసిం షహీద్, ఆది నికల్సన్, సిహెచ్ ప్రమీల, షేక్.ఖాసింవలి, ఎండి. అక్బర్, జి.వెంకట్రావు, సిపిఐ నాయకులు అరుణ్‌కుమార్, వెంకటేశ్వరరెడ్డి, చైతన్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు :కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార భేరి కార్యక్రమాన్ని చేబ్రోలు ప్రజాసంఘాల కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చేబ్రోలులో ఇంటింటికి తిరుగుతు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు దండా లక్ష్మీనారాయణ,నాయకులు హనుమంతరావు, చౌడయ్య, మస్తాన్‌వలి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గుంటూరు ఎటి అగ్రహారంలో ప్రచార భేరీ సభలో మాట్లాడుతున్న కె నళినికాంత్

వైసిపిని ప్రజల ఎదుట దోషిగా నిలబెడతాం

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు - గుంటూరులో రాష్ట్ర కార్యవర్గం భేటీ

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

పరిపాలనలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న వైసిపి ప్రభుత్వాన్ని వైసిపి నీ ప్రజల ఎదుట దోషిగా నిలబెడతామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు చెప్పారు. గుంటూరు బండ్లమూడి గార్డెన్స్ లో సోమవారం బిజెపి రాష్ట్ర కార్య వర్గం సమావేశం జరిగింది. జాతీయ కార్యదర్శి, రాష్ట్ర సహ ఇంచార్జ్ సునీల్ దేవధర్, జాతీయ సహ సంఘటన ప్రధాన కార్యదర్శి శివప్రకాష్, రాష్ట్ర కమిటి నేతలు, జిల్లాల అధ్యక్షులు, నియోజకవర్గాల కన్వీనర్లు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజలముందు దోషిగా నిలబెట్టేందుకు చార్జి షీట్ వేయబోతున్నామని అన్నారు. మే5 నుంచి 13 వరకూ చార్జ్ షీట్ కు అవసరమైన అంశాల సేకరణ జరుగుతుందన్నారు. కేంద్రం ఏపీకి ఇస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవడం లేదన్నారు. గ్రామ సర్పంచులకు రూ. 8 వేల కోట్లు కేంద్రం ఇచ్చిందని, ఉపాధి హామీ కోసం రాష్ట్రానికి రూ. 75 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. దేశంలో అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చామన్నారు. అమరావతి లోనే రాజధాని ఉంటుందన్నారు. రాజధాని చేరువలో ఉండాలనే మంగళ గిరి లో ఎయిమ్స్ నిర్మించారని, అమరావతి కూడా కేంద్రం నిధులు ఇచ్చిందన్నారు. ప్రభుత్వం రాజధాని నిర్మించని కారణంగా కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఇక్కడ ఏర్పాటు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. హైవేలు, పై వంతెనలు అనంతపురం ఎక్స్ ప్రెస్ వే అమరావతి కోసమే అన్నారు.వైసీపీ ప్రభుత్వం భయపడేది కేవలం బిజెపికి మాత్రమే నని అన్నారు. వైసిపి భయపడింది కాబట్టే గుంటూరు జిన్నా టవర్ వద్ద జాతీయ పతాకం పెట్టారనీ ఆయన ఎద్దేవా చేశారు. టిప్పు సుల్తాన్ విగ్రహం ఏర్పాటు నుంచి వైసిపి ప్రభుత్వం వైదొలిగిందనీ అన్నారు. ఇసుక దోపిడి పై బిజెపి చేసిన విమర్శలకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పలేరనీ అన్నారు. రాష్ట్రంలో మరో అవినీతికరమైన ప్రతిపక్షం ఉండాలనేది జగన్ వ్యూహం అన్నారు. జాతీయ కార్యదర్శి రాష్ట్ర సహ ఇంచార్జి సునీల్ ధియోధర్ మాట్లాడుతూ బిజెపి నుండి పోయిన వారి గురించి మర్చిపోండి. వచ్చిన వాళ్ళని ఆహ్వానించండి అన్నారు. జిన్నా టవర్ పేరు మార్పు తమ అజెండాలో ఉందన్నారు. జనసేన నాయకులతో కలిసి ప్రజా పోరు చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీలు ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, మాధవ్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి, విష్ణుకుమార్ రాజు, అయ్యాజి వేమ, చంద్రమౌళి, రేలంగి శ్రీదేవి, కాకుమాను విజయలక్ష్మి, పైడి వేణుగోపాలం, రాష్ట్ర ప్రధాన కార్యదర్సులు సూర్యనారాయణ రాజు, విష్ణువర్ధన్ రెడ్డి, శివన్నారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకష్ణ, మాగంటి సుధాకర్ యాదవ్, చందు సాంబశివరావు, తోట రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతా ఉన్న వారికి బీమా పథకాలు

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీయం జీవన్‌జ్యోతి బీమాయోజన, పీయం సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం కలక్టరేట్‌లో బ్యాంకర్ల ప్రత్యేక డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలు ఉన్న వారంతా ఈ బీమా పథకాలకు అర్హులేనని, జిల్లాలో ఉన్న హైరిస్క్ ప్రజలంతా తప్పని సరిగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ పథకం వివరాలు, అర్హతలను ఎల్‌డిఎం ఈదర రాంబాబు వివరిస్తూ పీయం జీవన్ జ్యోతి పథకం క్రింద 18 నుండి 50 ఏళ్ల వయస్సు వారు ఏడాదికి రూ.436లు చెల్లిస్తే రూ. రెండు లక్షల ఇన్సూరెన్స్ వస్తుందని తెలిపారు. పీయం సురక్ష బీమా క్రింద 18 నుండి 70 ఏళ్ల వారు రూ.20లు చెల్లిస్తే ప్రమాద బీమా క్రింద రూ. రెండు లక్షల వరకు చెల్లిస్తారని, ప్రమాదంలో అంగ వైకల్యం కలిగిన వారికీ వర్తిస్తుందన్నారు. ఈ పథకాలలో నమోదుకు జూన్ 30 వరకు ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జెసి రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, డిఆర్ఓ కే. చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

సిఎంకు బొకే అందచేస్తున్న క్రిస్టినా, సురేష్‌కుమార్

సిఎంను కలిసిన కత్తెర హెనీక్రిస్టినా, సురేష్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో గుంటూరు జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా, వైసిపి తాడికొండ నియోజక వర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో నైట్ వాచ్‌మెన్ల నియామకానికి ఉత్తర్వులు జారీ చేసినందుకు సిఎంకు కృతజ్ఞ తలు తెలి పారు. అనం తరం జెడ్పికి సంబంధించిన పలు సమస్య లను సిఎం దృష్టికి తీసు కెళ్లారు. వాటిపై సిఎం జగన్మోహ న్‌రెడ్డి త్వరలోనే పరిషకరిస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-తాడేపల్లి :తాడేపల్లి సాయిబాబా గుడి వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొండపల్లికి చెందిన తాడిబోయిన నవీన్ (30) మరణించాడు. మంగళగిరి నుంచి విజయవాడ వైపు వెళ్తుండగా సాయి బాబా గుడి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. ప్రమాదం జరిగిన గంట వరకు కూడా అంబులెన్స్ రాకపోవడంతో తీవ్ర రక్తస్రావం అయ్యి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తరలించి తాడేపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 1,28,502
మిర్చి ఎగుమతి	: 1,22,259
మిర్చి నిల్వ	: 81,646

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,000 - 22,000
నెం.5	14,000 - 20,000
273	13,000 - 19,000
341	10,000 - 24,000
4884	9,000 - 18,800
సూపర్ 10	10,500 - 20,500
నాన్ ఎసి	
తేజ	9,000 - 22,500
బడిగి	9,500 - 25,000
దేవనూరు డీలక్స్	12,000 - 19,000
తాలుకాయలు	5,000 - 13,000

మహారాజ శ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో....

O.S NO 82/2022

వాది.... చేబ్రోలు ఆనంద్ వురఫ్ ఆనంద్ సురేష్ బాబు.

And

ప్రతివాది... గార్లపాటి వెంకట నరేంద్రబాబు,
S/o పెద లక్ష్మయ్య, సాకిన్. చిలకలూరిపేట పట్టణం.

పై నెంబర్ దావాలో వాది మీ పైన దావా దాఖలు చేసి శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీకు అనేకసార్లు దావా నోటీసులు పంపించననూ మీరు కాలయాపన చేయుచు సదరు దావా నోటీసులు తీసుకోనందున ఈ పేపర్ నోటీసు ద్వారా పై కోర్టు వారి ఎదుట ది 28-04-2023వ తేదీ ఉదయం 10:30 కు మీరు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

త్రిపురం రామకృష్ణ,
వాది తరపు న్యాయవాది,
చిలకలూరిపేట.

సమన్స్

మహారాజశ్రీ ది గుంటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S NO 66/2020

బిట్వీన్:
డా॥ షేక్ మస్తాన్‌వలి ...వాది
ఎదిరి
భూషణం చెన్నయ్య ...ప్రతివాది
టు : ప్రతివాది
భూషణం చెన్నయ్య, తండ్రి రామలింగం,
36-18-1158, వార్డు నెం.7 కాకుమానువారి వీధి,
వసంతరామపురం, గుంటూరు-2.

పై నెంబరు దావాలో అనేకసార్లు కోర్టు సమన్లు పంపిననూ ప్రతివాది తీసుకోనందున మరియు కాలయాపన చేయుట వలన ఈ పేపరు ప్రకటన ద్వారా ప్రతివాది భూషణం చెన్నయ్యకు కోర్టుసమన్లు పంపటమైనది. పై దావా ది.12-05-2023 తేదీకి ప్రతివాది హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. కావున నీవు స్వయంగా గాని లేదా ప్లీడరుగారి ద్వారా గానీ ది. 12-05-2023వ తేదీ ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల దావాను నీ పరోక్షంగా తీర్మానించెదరని తెలియజేయడమైనది.

(బై కోర్టుఆర్డర్)

వాయిదాతేది: 12-05-2023

ఇట్లు
వుప్పెల వెంకటరెడ్డి,
యన్నం శేషుకుమారి,
వాది తరపు న్యాయవాదులు,
గుంటూరు.
సెల్ : 9397076226

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE II ADDL.DIST.JUDGE::GUNTUR
O.S.No: 45 /2021

Between:
Vema Mrudula .....Plaintiff
And
Nissankararao Ramadevi and Others ....Defendants

To,
D-6: Nissankararao Ankamma Rao Danammarao Naidu @ Anil, S/o.Late Rama Rao,R/o.Chaitanya Godavari Bank Road, Etukuru, Guntur Dist.

పై నెంబరు దావాని పార్టీషన్ మరియు డిక్లరేషన్ కొరకు దాఖలు చేయగా సదరు దావాలో 6వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా,సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:11-05-2023న ఉదయం గం. 10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:11-05-2023

గల్లా సురేష్,
వాది తరపు అడ్వకేట్,
గుంటూరు,సెల్: 984961530

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE II ADDL.DIST.JUDGE::GUNTUR
I.A. No:334 /2021 in O.S.No: 45 /2021

Between:
Vema Mrudula .....Petitioner/Plaintiff
And
Nissankararao Ramadevi and Others ....Respondents/Defendants

To,
R-6/D-6: Nissankararao Ankamma Rao Danammarao Naidu@ Anil, S/o.Late Rama Rao, R/o.Chaitanya Godavari Bank Road, Etukuru, Guntur Dist.

పై నెంబరు దావాలోని అడ్వకేట్ కమీషన్ గారిని నియమించమని దాఖలు చేసిన I.A. No:334/2021 పిటీషనులో 6వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా,సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:11-05-2023న ఉ. గం. 10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:11-05-2023

గల్లా సురేష్,
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్,
గుంటూరు. ,సెల్: 9849615305

SIMS College of Nursing
Affiliated to Dr. YSR UHS, Recognised by INC,
ISO 9001-2015 Certified Institution, Mangaldas Nagar,
Guntur - 522 001. Cell : 98495 03803
...an ideal tradition
ADMISSION NOTIFICATION (2022-23)
COURSES OFFERING : M.Sc. NURSING
✦ Medical & Surgical Nursing ✦ Mental HealthNursing
✦ OBG Nursing ✦ Community Health Nursing
✦ Child Health Nursing

SIMS COLLEGE OF PHYSIOTHERAPY
Mangaldas Nagar Guntur - 522 001
Cell: 9849503803, E: info@simscollege.ac.in
ADMISSION NOTIFICATION (2022-23)
COURSE	ELIGIBILITY
MPT (Master of Physiotherapy)	B.P.T.

అర్జీలు స్వీకరిస్తున్న ఎస్పీ వై.రవిశంకర్ రెడ్డి

'జగనన్నకు చెబుదాం'కు ఫిర్యాదుల వెల్లువ

ప్రజాశక్తి-నరసరావుపేట

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని పల్నాడు ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన 'జగన్నన్నకు చెబుదాం'లో పాలొన్న ఆయన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి,నిర్ణీత గడువు లోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. కుటుంబ,ఆర్థిక,ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమ స్యలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా ప్రజల నుండి అందా యన్నారు. జిల్లా అదనపు ఎస్పీ(ఏఆర్) రామచంద్ర రాజు, డిఎస్పీలు విజయభాస్కరరావు, ఆదినారా యణ, రవి చంద్ర, జయరాం ప్రసాద్,ఏఆర్ డిఎస్పీ చిన్నికృష్ణ, సీఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.

స్నేహితుడే బెదిరిస్తున్నాడు

వికలాంగుడినని కూడా చూడకుండా తోటి స్నేహితుడు రుద్రపోగు రత్నం ఇటీవల కాలంలో దాడి చేస్తూ నెల నెలా వచ్చే పెన్షన్ డబ్బులు లాగేసుకుంటున్నాడని ఇదేమని ప్రశ్నిస్తే దాడికి పాల్పడుతున్నాడని పిడుగు రాళ్లలోనిగాంధీ నగర్ కు చెందిన వికలాంగుడు కొలికలపల్లి మల్లికార్జున్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. పిడుగురాళ్ల పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

పొలం కాజేయాలని చూస్తున్నారు

ఐదు తరాల నుండి వారసత్వంగా అను భవిస్తున్న 80 సెంట్ల భూమికి సం బంధించి తన పేరిట 1బి, అడంగల్ సంబం ధిత పత్రాలు తన వద్ద ఉన్నాయని తన వద్ద ఎటు వంటి ఆధారాలు లేకపోయినా తన తండ్రి ద్వారా కొను గోలు చేశామని చెబుతూ అడుసుమల్లి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఆ పొలాన్ని కాజేయలని చూస్తున్నారనినరసరావుపేట మండలం లోని అల్లూరివారిపాలెంకు చెందిన వి.ఆర్.ఏ పేర్కొన్నారు. రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు.

ఎమ్మెల్యే వద్దకు వెళ్లినా పరిష్కారం కాలేదు

అసైన్డ్ భూమిలో 25 ఏళ్లుగా పశువుల మేత నిల్వ చేసుకుని, పశువులను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నామని, గత మూడేళ్లుగా ఆ స్థలాన్ని కబ్జా చేయాలని గ్రామానికి చెందిన బొమ్మిన పుల్లయ్య అక్రమంగా పత్రాలు సృష్టించాడని మండల కేంద్రం కారంపూడికి చెందిన తుపాకుల నారాయణమ్మ ఫిర్యాదు చేశారు. గత ఏడాది గడ్డి కట్టలు తగులబెట్టారని ఈ ఏడాది రోడ్డుపై విసిరారని చెప్పారు. సమస్య పరిష్కరించాలని కారంపూడి తహశీల్దార్ వద్దకు, పోలీస్ స్టేషన్కు, ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు.

ఆస్తి మొత్తం తమ్ముళ్లు కాజేశారు

తాము ముగ్గురం సోదరులమని, పెద్ద వాడిని అయిన తాను ఉద్యోగ రీత్యా హైద రాబాద్ లో ఉండగా తండ్రిని తన తమ్ముళ్లు అప్పారావు, శ్రీను చూశారని, ఈ క్రమంలో తన తండ్రి పేరిట ఉన్న 9 ఎకరాల వ్యవ సాయ భూమిని వారిద్దరు రాయిం చుకున్నారని దాచేపల్లికి చెందిన తుమాటి వెంకటేశ్వర్లు ఫిర్యా దు చేశారు. ఈ విషయం తనకు 2018 లో తెలిసిందని, 20 21 లో తన తండ్రి మృతి చెందాడని, ఐదేళ్లుగా న్యాయ పోరా టం చేస్తున్నానని అన్నారు. ఈ క్రమంలో తన తమ్ముళ్ల భార్య లు తన భార్య శివ కుమారిపై దాడి చేశారని ఆరోపించారు. దాచేపల్లి పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసినా ఫలితం లేదని అన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- 'స్పందన'లో ఫిర్యాదులు స్వీకరించిన కలెక్టర్ శివశంకర్
- జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రెవిన్యూ అధికారి వినాయకం

ప్రజాశక్తి-నరసరావుపేట

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన స్పందన కార్య క్రమంలో ప్రజల నుండి అర్జీలను కలెక్టర్ శివశంకర్ లోతేటి, జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం స్వీకరించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు తమ అర్జీలను అధికారులకు అందజేశారు. వచ్చిన అర్జీలను సంబంధిత అధికారు లకు, మండల ప్రత్యేక అధికారులకు అం దించి సమస్యలను సత్వరమే పరిష్కరిం చేలా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ స్థానిక లింగం గుంట్ల ఏరియా ఆసుపత్రి వద్ద రూ.4.50 కోట్ల నిధులతో ఏర్పాటు చేస్తున్న రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకుకు సంబంధించి రూ.20 లక్షలు అవసరం కాగా ఎంపి లావు శ్రీకృష్ణ దేవ రాయలు రూ.5 లక్షలు, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి రూ.5 లక్షలు ఇవ్వ డం జరిగిందన్నారు. మిగిలిన నిధులను జిల్లా అధికారులు ఒక్కొక్కరు రూ. 1,100 చొప్పున చెల్లించి సొసైటీ మెంబర్ షిప్ కార్డును తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు సంబంధించి జిల్లాకు 250 యూనిట్లను కేటాయించా మని, మండ లానికి 10 ప్రధాన మంత్రి ఫార్మేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పా టయ్యేలా చర్యలు తీసు కోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. 'స్పందన'కు వచ్చిన అర్జీ దారులకు పల్నాడు జిల్లా కు చెందిన రుద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశారు.

పొలం విషయంలో న్యాయం చేయండి

నాడు తన తండ్రికి వార సత్వంగా వచ్చిన నాలుగు ఎకరాల వ్యవ సాయ భూమిలో రెండు ఎకరాలను రహదారి నిర్మాణం నిమిత్తం తీసుకుని, దీనికి బదులుగా 20 ఎకరాల భూమి ఇచ్చి, పట్టా కూడా ఇస్తామని చెప్పారని, ఇంత వరకూ ఇవ్వలేదని అచ్చంపేట మండలం కొండూరు శివారు నిండుజర్ల కు చెందిన మాదాసు పెద వెంకటేశ్వర్లు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. నలభై ఏళ్ల క్రితం గుర్రపు బండిపై వచ్చిన తహశీల్దార్ రామ చం ద్రయ్య, అధికారులు రహదారి నిర్మాణం చేపట్టేందుకు రెండెకరాల భూమిని తీసుకున్నారని చెప్పారు. అందుకు బదులుగా 20 ఎకరాల భూమి ఇచ్చా రని, పట్టా కూడా ఇస్తామని చెప్పిన ఇవ్వలేదని గుర్తు చేశారు. తన తండ్రి అనంతరం ఆ ఇరవై ఎక రాల్లో తాను, తన ఐదో సంతానం కలిసి 36 ఏళ్లకు పైగా సాగు చేసు కుంటు న్నామని, ఇరవై ఏళ్లుగా సిస్తులు కడుతున్నామని, పట్టా ఇవ్వా లని ఉమ్మడి గుంటూరు జిల్లా అధికారులు చుట్టూ తిరిగినా ఫలితం లేదని పేర్కొ న్నారు. అయితే, ఈ భూమి తమకు సం బంధించిందంటూ అటవీ శాఖాధికారులు చెబుతున్నారని అన్నారు. పంటను తొక్కిం చుకుంటూ వెళ్లిన అటవీశాఖాధికారులు, లక్షలు వెచ్చిం చి ఏర్పాటు చేసిన వ్యవ సాయ బావిని పూడ్చేశారని అన్నారు. పట్టా ఇప్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆస్తిని మేనమామ కూతురు కాజేసింది

బతుకుదెరువు కోసం తెలంగాణ రాష్ట్రానికి వెళ్లి పనులు చేసు కుంటూ జీవ నం సాగి స్తున్నానని, ఇదే అదు నుగా చేసు కొని తన మేనమామ కూతురు డేరంగుల అం జమ్మ తనకు తెలియ కుండా ఇంటి నిర్మాణం పూర్తి చేసి అక్రమంగా వేరొ కరికి విక్రయించిందని వెల్దుర్తి మం డలం శిరిగిరిపాడు శివారు మిట్టమీదపల్లె గ్రామానికి చెందిన ఓర్సు రాములు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఇదేమని ప్రశ్నిస్తే దాడి చేసిం దని, తన ఇంట్లో తాను ఉండేందుకు అవకాశం ఇవ్వాలని, న్యాయం చేయాలని కలెక్టర్ను వేడు కున్నారు. 1978లో తనకు వారసత్వంగా 3 సెంట్ల స్థలంలోని పూరి పాక తీసే సి డాబా నిర్మించు కుందామని శ్లాబు మట్టం వరకు గోడలు కట్టినట్లు వివరించారు.

చనిపోయినట్లు తప్పుడు ధ్రువపత్రం

తాను బతికి ఉం డగానే చనిపోయి నట్లు తప్పుడు ధ్రువీ కరణ పత్రాలను సృష్టించి, తన ఇంటిని అక్రమంగా రాయించుకొని తనను కొడుకు కోటేశ్వరరావు, కోడలు తిరుపతమ్మ లపై బయటకు గెంటే శారని, వారిపై చర్యలు తీసుకోవాలని చిలకలూరి పేటకు చెందిన గోపుదేసి కోటే శ్వరమ్మ ఫిర్యాదు చేశారు. వృద్ధాప్యంలో ఉన్న తనను ఆదుకునేలా చర్యలు తీసు కోవా లని, గత్యంతరం లేని పరిస్థితుల్లో గుడిలో తలదాచుకుంటూ, దొరికింది తింటున్నా నని కలెక్టర్ ఎదుట ఆమె వాపోయారు. తనకు న్యాయం చేయాలని కోరారు.

ఉమ్మడి ఆస్తిని అక్రమంగా విక్రయించారు

వారసత్వంగా సంక్రమించిన ఉమ్మడి ఆస్తిని నకిలీ పత్రాలు సృష్టించి అక్రమంగా విక్రయించి, తమకు రావాల్సిన నగదు కాజేశా రని పమిడి మర్రుకు చెం దిన గాలం ఏగియ్య, యంపరాల గంగమ్మ, సుబ్బమ్మ ఫిర్యాదు చేశారు. తమకు కట్టుబడి వారిపాలెంలో వారసత్వంగా సం క్రమించిన ఉమ్మడి ఆస్తి 2 పోర్షన్ల డాబాను సమీప బంధువులైన సాంబులు, ఆమె కుమారులు గంగాధర్, సాంబశివరావు లు రూ.30 లక్షల విలువైన తమ ఆస్తిని మూడు నెలల క్రితం రూ.10 లక్ష లకు విక్రయించారని చెప్పారు. ఈ విషయమై ప్రశ్నిస్తే గంగాధర్, సాంబశివరావు పోలీ స్ ఉద్యోగాన్ని అడ్డం పెట్టుకొని చంపేస్తా మని బెదిరింపులకు పాల్పడు తున్నారని ఆరోపించారు. ఇంటిని కొనుగోలు చేసిన గుండుపల్లి పుల్లయ్య కూడా తమపై దౌర్జ న్యం చేస్తున్నారని, న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అన్న క్యాంటీన్లను ప్రారంభించండి

రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు నిలిపేసి వైసిపి ప్రభు త్వం పేదల పొట్ట కొట్టిందని, ఈ పథకం పేరు మార్పు చేసి అయినా దీనిని ప్రభుత్వం ప్రారంభిం చాలని టిడిపి నరసరావుపేట నియోజక వర్గ ఇన్ఛార్జి డాక్టర్ చదలవాడ అర వింద బాబు కలెక్టర్ను కలిసి వినతి పత్రం అంద జేశారు. నరసరావుపేట మార్కెట్ సెంటర్ లో పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని, ఏడాది క్రితం హత్యకు గురైన రొంపిచర్ల మండలం ఆరేపల్లికి చెందిన విద్యార్థి చంద్రం కుటుంబ సభ్యులు తమ న్యాయం చేయాలంటూ తనను కోరిన విషయాన్ని కలెక్టరుకు విన్న వించారు. ఎస్.ఆర్.కె.టి కాలనీలో బుడ బుక్కల సామా జికవర్గానికి చెందిన 12 కుటుంబాలునివసిస్తున్న స్థలాన్ని కొందరు ఆక్రమించి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నా రని ఫిర్యాదు చేశారు. ఈ సమస్య ను పరి ష్కరించ డంతో పాటు ఇళ్లు నిర్మించుకునేందుకు వారికి రుణాలు కూడా మంజూరు చేస్తా మని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు అర విందబాబు వివరించారు.

వేధింపులపై భర్త ఫిర్యాదు

నరసరావుపేట మం డలం గురవాయ పాలెం లో ఆర్.ఎం.పి డాక్టర్గా విధులు నిర్వహిస్తున్న నేప థ్యంలో అదే గ్రామానికి చెందిన జొన్నల గడ్డ మాధవి అనే యువతిని ఆమె తల్లి దండ్రులను ఒప్పించి, తన తల్లిదండ్రు లను ఎదిరించి వివాహం చేసుకున్నానని నకరికల్లు మండలం చేజర్లకు చెందిన గుండాల బాబు అన్నారు. అయితే, అప్ప టికే వివాహమైన ఆమె, విడాకులు తీసు కున్నామని నమ్మించి తనను రెండో పెళ్లి చేసుకున్నట్లు చెప్పారు. పెళ్లి అయిన తర్వాత భార్య ఇంటి వద్దే ఉంటూ తన వృత్తిని సాగించానని, బిడ్డ పుట్టాక తాను ఇష్టం లేదని, ఏడాది వయసున్న బిడ్డను మా ఇంటికి తీసుకువెళ్లకపోతే ఆ బిడ్డను చంపేస్తామని బెదిరించిందని ఆరోపిం చారు. దీంతో, మాబిడ్డను తీసుకొని తల్లి దండ్రుల వద్దకు వచ్చానని, రాజకీయ అండదండలతో తనపై అక్రమ కేసులు పెడుతూ వేధింపులకు పాల్పడుతోందని , తనకు న్యాయం చేయాలని ఎస్పీకు చేసిన ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.

క్షుద్ర పూజలు, వేధింపులపై ఫిర్యాదు

తన ఇంటి పక్కన ఉండే బంగారు నగల దుకాణం యజమాని తిరుమలశెట్టి రామకృష్ణతో కుటుంబ కల హాల నేపథ్యంలో కోర్టులో వాయిదాలు నడుస్తున్నాయని, ఈ క్రమంలోనే రామ కృష్ణ తనపై నిఘా పెట్టడం, అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు అమావాస్య రోజున అర్ధరాత్రి సమయంలో ఇంటి ముందు క్షుద్ర పూజలు, చేతబడులు చేశారని నరస రావుపేటలోని రామిరెడ్డిపేటకు చెందిన తిరుమలశెట్టి సుభాషి ఫిర్యాదు చేసింది. ఈ నెల 19 అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ఈ విధంగా చేశారని, ఈ విషయమై అదే రోజు అర్ధరాత్రి 100కు డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేసినా కేసును నీరు గార్చే ప్రయత్నం చేశారని అన్నారు. తనపైనే తిరిగి న్యూసెన్స్ కేసు పెడతానని లేదా ఇరువైపులా కౌంటర్ కేసులు పెడతామని బెదిరించారని తెలిపింది. తనకు న్యాయం చేయాలని కోరారు.

కానిస్టేబుల్పై భార్య ఫిర్యాదు

అదనపు కట్నం కోసం, మగ సంతానం కలగలేదనే కారణంగా తన భర్త తనను వేధిస్తున్నారని లోని లింగంగుం ట్లకు చెందిన మోడెపల్లి శశికళ ఫిర్యాదు చేశారు. మండల కేంద్రం రెంటచింతలకు చెందిన మోడెపల్లి సురేష్కు ఇచ్చి 2012లో వివాహం జరిపించారని అప్పటిలో రూ 5 లక్షలు కట్నంగా ఇచ్చారని చెప్పారు. అదనపు కట్నం కోసం, మగ సంతానం కలగలేదని వేధింపులకు పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం తిరుపతి జిల్లా వెంకటగిరి 9వ బెటాలియన్ లో కాని స్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారని మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు చెప్పారు. అత్తమామలు కూడా భర్తకు మద్దతుగా మాట్లాడు తున్నా రని ఆరోపించారు. వివాహేతర సంబం ధం పెట్టుకున్న మహిళను వివాహం చేసు కున్నట్లు తన భర్త చెప్పాడని,తనకు న్యాయం చేయాలని ఎస్పీని వేడుకున్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించండి

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని జగ్గా పురం ఎస్టీ కాలనీ వాసు లకు నివేశన స్థలాలు లేక సుమారు 45 కుటుంబాల వారు ఇబ్బం దులు ఎదు ర్కొంటున్నారు. ఈ విషయమై సోమవారం 'స్పందన'లో ఎపి గిరి జన సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో తహ శీల్దార్ ఎన్. నాగ మల్లేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఎపి గిరిజన సం ఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీను నాయక్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 312/బి1లో 1 ఎకరా 50 సెంట్ల స్థలం ఉందని, దీనిని పరిశీలించి నివేశనా స్థలా లను కేటాయించాలని, మిగులు భూముల్లో వ్యవసాయం చేసుకునేందుకు 2 ఎకరాలు భూమి కేటాయించాలని కోరారు.

అర్జీలను గడుపులోపు పరిష్కరించాలి

స్పందన ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి, జెసి, ఇతర అధికారులు

ప్రజాశక్తి - తెనాలి రూరల్

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమం జిల్లా కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం కొనసాగింది. జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయన శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కే. చంద్ర శేఖర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం. వెంకట శివరామి రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లలితా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 162 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుండి అందిన ఫిర్యాదులను నిర్ణీత గడువు లోపు నాణ్యతగా పరిష్కరించి రీ ఓపెన్ కాకుండా చూడాలన్నారు. ఎలాంటి పరిస్థితులో కూడా బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్ళకూడదన్నారు. ముఖ్యంగా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి నుండి ఫిర్యాదులను స్వీకరించి ఎప్పటి కప్పుడు పరిష్కరించాలన్నారు. రెవెన్యూ, పోలీసు, మున్సిపాలిటి, పంచాయతి రాజ్ శాఖలలో పిటిషన్లు పెండింగ్‌లో వుంటున్నాయని, వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి హేతు బద్దంగా పరిష్కరించాలన్నారు. కోర్టు కేసుల పట్ల సకాలంలో స్పందించి కౌంటర్లు దాఖలు చేయాలని, అలాగే కోర్టు ధిక్కార పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేయాలన్నారు. కౌంటర్లు దాఖలు చేయకుండా కోర్టు ధిక్కార పిటీషన్లు అందితే సంబంధిత అధికారిపై తప్పక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లు హరిహర నాధ్, యుగంధర్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మోవిడి వాణి, సాయిశ్రీ, డిపిఒ కేశవ రెడ్డి, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధనరావు, డీఎంహెచ్ఒ డాక్టర్ శ్రావణ్ బాబు, డిసిహెచ్ ఎస్ హనుమంత రావు, జలవనరుల శాఖ ఎస్.ఇ.ఉమా మహేశ్వరావు, పంచాయతీ రాజ్ ఎస్.ఇ గుర్రం బ్రహ్మయ్య తదిరులు పాల్గొన్నారు.

భూమాఫియా నుంచి రక్షణ కల్పించాలి

షేక్ నబి సాహెబ్, అమీనాబాద్

అమీనాబాద్‌లో 521/ఎం సర్వే నంబర్‌లో మాకు పొలం ఉంది. ప్రస్తుతం మునగ సాగు చేస్తున్నాము. గ్రామంలో ఓ పెత్తందారి వ్యక్తులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, భూముల హద్దురాళ్ళను తొలగిస్తున్నారు. ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతున్నారు. భూముల రీ సర్వే ద్వారా మా భూమిని కాపాడాలి. అసాంఘిక శక్తుల నుంచి రక్షణ కల్పించాలి.

రెడ్‌జోన్ నుంచి ఇంటిని మినహాయించాలి

టి.వెంకట సాంబశివరావు, తెనాలి

నేను 2013లో యింటిని కొనుగోలు చేశాను. అన్ని రిజిస్టర్ డాక్యుమెంట్స్ ఉన్నాయి. నా ఆర్థిక అవసరాల నిమిత్తం అమ్మడానికి చూపగా, ఆ ప్రాంతం రెడ్ జోన్లో ఉన్నట్లు అధికారులు చెప్తున్నారు. రిజిస్ట్రార్ కార్యాలయంలో విచారించగా రెడ్జైన్ నుంచి మినహాయింపు పత్రాన్ని కలెక్టర్ ద్వారా పొందాలని సూచించారు. దీనికోసం అర్జీ సమర్పించాను. న్యాయం జరిపించాలి.

వికలాంగుల పింఛను పునరుద్ధరించాలి

తుమ్మల అంజిబాబు, శ్రీనగర్, గుంటూరు

నేను వికలాంగుడిని. నాకు ఇంటికి సంబంధించి 136 గజాల స్థలం ఉంది. అయితే 100 గజాలకు మించి స్థలం ఉన్నవారికి పింఛన్ రాదని చెప్పి పింఛన్ చెల్లించడం లేదు. స్థలం ఎక్కువగా ఉందన్న సాకుతో నాకు రావలసిన వికలాంగుల పెన్షన్ ఆపేశారు. నాకు జీవనాధారం ఏమి లేదు. దయచేసి వికలాంగ పింఛన్‌ను పునరుద్ధరించాలి.

ఇసుక మాఫియాను అరికట్టాలి : జనసేన

రాష్ట్రంలో ఇసుక మాఫియా జోరుగా సాగుతుంది. ఏపీలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని గత నెల 23న నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వులు జారీ చేసింది. అయినా ప్రభుత్వం ఇవేమీ పట్టించుకోవడం లేదు. పరిమితికి మించి తవ్వుతున్న గోతుల్లో పడి పలుచోట్ల ప్రజలు మత్యువాత పడుతున్నారు. ఇప్పటికైనా ఇసుక తవ్వకాలను అదుపు చేయాలి.

ఇళ్ల స్థలాల మెరకలకు మట్టి అవసరం

కే.ఐజక్, సిస్టర్ సుశీల, నుదురుపాడు

ఫిరంగిపురం మండలం నుదురుపాడు గ్రామంలో జెఎంజె సంస్థ తరపున అక్కడ యానాది సామాజిక తరగతుల కుటుంబాలను దత్తత తీసుకున్నాం. వారికి ప్రభుత్వం ఇచ్చిన నివేశన స్థలాల్లో గహ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. మెరకలకు మట్టి అవసరం. సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి.

నుదురుపాడు గ్రామస్తులు

అర్జీలు స్వీకరిస్తున్న నగర కమిషనర్

స్పందన అర్జీలను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజల నుండి సమస్యలపై అందే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని, పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, సచివాలయ కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో స్పందన నిర్వహించారు. కమిషనర్ తొలుత గతవారం స్పందన ఫిర్యాదుల పరిష్కారం, స్పందన పోర్టల్, ఈ.ఆర్.పి., వాట్స్ అప్, కాల్ సెంటర్ల ద్వారా అందిన ఫిర్యాదుల పై అధికారులతో, సంబందిత కార్యదర్శులతో సమీక్షించి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగం 14, ఇంజినీరింగ్ విభాగం 11, ప్రజారోగ్య విభాగం 3, రెవెన్యూ విభాగం 4, ఉపా సెల్ విభాగం కి సంబధించి 3, అకౌంట్స్ విభాగం సంబంధించి 2, పరిపాలన విభాగానికి సంబందించి 1 ఫిర్యాదు మొత్తం 38 ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్.ఈ. భాస్కర్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

దళితులపై దాడిచేసిన వారిని శిక్షించాలి

ప్రత్తిపాడు మండలం పాతమల్లాయపాలెంలో దళితుల పై దాడి జరిగిన సంఘటన పై సోమవారం స్పందనలో బిజెపి నాయకులు ఫిర్యాదు చేశారు. అంబేద్కర్ జయంతి రోజున దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు స్పందనలో ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దళితులపై రెడ్డి సామాజిక వర్గం నేతలు దాడి చేశారనీ తూతూ మంత్రంగా కేసు నమోదు చేశారనీ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. స్పందనలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యల పై ఫిర్యాదు చేయాలని నిర్ణయించామని అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్, జిల్లా అధ్యక్షుడు ధారా అంబేద్కర్, రాష్ట్ర కార్యదర్శి మాగంటి సుధాకర్ యాదవ్, అధికార ప్రతినిధి చందు సాంబశివరావు, తూర్పు పశ్చిమ అసెంబ్లీ కన్వీనర్లు ఉమా శంకర్, తోట రామకష్ణ రాష్ట్ర మీడియా ఇంఛార్జి లక్ష్మీపతి రాజా తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న డి రమాదేవి , కె ఎస్ లక్ష్మణరావు, పాశం రామారావు, నర్రా బాలకృష్ణ, వై నేతాజీ, కె నళినికాంత్ తదితరులు

సిపిఎం అభిమాని శేషయ్యకు నివాళి

ప్రజాశక్తి -పెదనందిపాడు :సిపిఎం జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు తండ్రి కాకుమాను శేషయ్య (80) అనారోగ్యంతో ఆదివారం రాత్రి వారి స్వగ్రామం పెదనందిపాడులో ఇంటి వద్ద కన్నుమూశారు. సోమవారం పెదనందిపాడులో శేషయ్య భౌతికకాయానికి హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ముందుగా శేషయ్య స్వగృహం వద్ద ఆయన భౌతికకాయానికి ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు డి రమాదేవి, జిల్లా కార్యదర్శి పాశం రామారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై నేతాజీ, కె నళినికాంత్, ఈమని అప్పారావు, మాజీ ఎంపిపి నర్రా బాలకృష్ణ, సిపిఎం మండల కార్యదర్శి డి రమేష్‌బాబు, ఆవాజ్ రాష్ట్ర కన్వీనర్ మహమ్మద్ చిష్టీ, నాయకులు బి లక్ష్మణరావు, బైరగాని శ్రీనివాసరావు, ఎస్ రామరాజు పల్నాడు జిల్లా సిపిఎం నాయకులు పోపూరి సుబ్బారావు, కె పద్మ, రైతు ఐక్యవేదిక నాయకులు నరిశెట్టి ఆచారి, కుర్రా హరిబాబు, తదితరులు నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా శేషయ్య మృతికి నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను డి రమాదేవి పరామర్శించారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతు శేషయ్య నలుగురితో ఆప్యాయంగా మాట్లాడుతూ, ఓపిక ఉన్నంతవరకు వ్యవసాయం చేసుకుంటూ నలుగురికి ఆదర్శపాయంగా జీవించారని తెలిపారు, వారి మరణం కుటుంబానికి కాక ప్రజా ఉద్యమాలకు కూడా తీరనిలోటని అన్నారు. అతని కుమారుడు కాకుమాను నాగేశ్వరరావు సిపిఎం, ప్రజా ఉద్యమాలలో చురుగ్గా పాల్గొనడానికి వారి తల్లిదండ్రుల సహకారం ఎంతో ఉందన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్, జెసి, డిఆర్ఒ తదితరులు

కలెక్టరేట్‌లో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా కలక్టరేట్‌లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారితో కలసి ప్రారంభించారు. సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌కు వస్తున్న ప్రజలకు నిరంతరాయంగా మంచి నీరు అందించాలని డిఆర్‌ఒను ఆదేశించారు.

కీటక జనిత వ్యాధుల నియంత్రణపై పోస్టర్ ఆవిష్కరణ

ప్రంపచ మలేరియా దినం సందర్భంగా ఏప్రిల్ 25న జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణా కార్యక్రమంలో భాగంగా మలేరియా నుండి రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లో కీటక జనిత వ్యాధుల నియంత్రణా కార్యక్రమంపై రూపొందించిన గోడప్రతులను జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, జెసి రాజకుమారి, ఇతర అధికారులతో కలిసి ఆవిష్కంచారు.

పిడుగుపాటు జాగ్రత్తలపై అవగాహనకు స్టిక్కర్లు..

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ఉరుములు, పిడుగుపాటు సమయంలో పాటించవలసిన జాగ్రత్తలపై రూపొందించిన స్టికర్లను సోమవారం కలక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, డిఆర్ఓ కే. చంద్ర శేఖర రావు తదితరులు ఆవిష్కరించారు.

ఈచంపాటికి పలువురు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - గుంటూరు :గుంటూరు నగర 32వ డివిజన్ కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకష్ణ జన్మదినోత్సవం సందర్భంగా బ్రాడీపేట 2వ లైన్‌లోని ఆయన కార్యాలయంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. వైసిపి శ్రేణులు భారీ కేక్ కట్‌చేయించి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మేయర్ కావటి శివనాగ మనోహరనాయుడు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాళి గిరి, వివిధ డివిజన్‌ల కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లు ఈచంపాటి వెంకటకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పోలిశెట్టి సంస్థలు ముందస్తు పన్ను చెల్లింపు

ప్రజాశక్తి-గుంటూరు

ఆస్తి పన్నుచెల్లింపుపై 5 శాతం రాయితీ పొందడానికి మరో 6 రోజులే గడువు ఉందని, పన్ను బకాయిదార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు కోరారు. సోమవారం పోలిశెట్టి సోమసుందరం గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సంస్థలు ముందస్తు ఆస్తిపన్ను తాలుకు చెక్కులను మేయర్‌కి అందించారు.పోలిశెట్టి సంస్థలకు సంబంధించిన 56 అసెస్‌మెంట్లకు సంబంధించి రూ.69,86,132లు చెల్లించి, ఐదుశాతం రాయితీ పొందారన్నారు. అలాగే నగరంలో ఇప్పటికే రూ.26.27 కోట్లు ముందస్తు పన్నులు చెల్లించిన వారికి అభినందనలు తెలిపారు. మిగిలిన వారూ పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ పెద్ది రోజా, పోలిశెట్టి సోమసుందరం గ్రూప్ ఆఫ కంపెనీస్ మేనేజర్ రాఘవేంద్రరావు, ఆర్.ఐ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామ పంచాయతీలకు అవార్డులు

ప్రజాశక్తి-నరసరావుపేట

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో రాష్ట్ర స్థాయిలో పిల్లల స్నేహ పూర్వక గ్రామ పంచాయతి అవార్డును పెదకూరపాడు మండలం కాశిపాడు పంచాయతికి కలెక్టర్ శివ శంకర్ లోతేటి అందజేశారు. అదే విధంగా జిల్లా స్థాయిలో పేదరికం లేని, మెరుగైన జీవనోపాదుల గ్రామ పంచా యతిగా ఈపూరు మండలం కొండ్రుముట్లకు, భద్రత కలిగిన గ్రామ పంచాయతి అవార్డును నాదెండ్ల మండలం లోని ఎల్లపాడు పంచాయతికి, నీటి సమృద్ధి కలిగిన గ్రామ పంచాయతి అవార్డును నాదెండ్ల మండలంలోని తూబాడు పంచాయతికి, మహిళా స్నేహపూర్వక గ్రామ పంచాయతి అవార్డును పెదకూరపాడు మండలం చిన్న మక్కెన పంచాయతికి, ఆరోగ్యకరమైన గ్రామ పంచాయతి అవార్డును పిడుగురాళ్ల మండలం కోనంకి గ్రామ పంచాయతికి, సుపరి పాలన కలిగిన గ్రామ పంచాయతి అవార్డును పిడుగురాళ్ల మండలం పందిటివారిపాలెం, పరిశుభ్రమైన, హరిత గ్రామ పంచాయతి అవార్డును రొంపిచర్ల మండలం వి రెడ్డిపాలెం పంచాయతికి, స్వయం సమృద్ధి తో మౌలిక సదుపాయాలు గల గ్రామ పంచాయతి అవార్డును శావల్యాపురం మండలం శానంపూడి పంచాయతికి ఆయా సర్పంచులు అధికారులతో కలిపి అందించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం,జిల్లా పంచా యతి అధికారి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్ నుండి ఉత్తమ గ్రామ పంచాయతీ ప్రశంసా పత్రాలు అందుకున్న సర్పంచ్‌లు

పంచాయతీలకు పురస్కారాలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని సత్తెనపల్లి మండలం పరిషత్ అధ్యక్షురాలు యలవర్తి పాటి జైబూన్ బీ అన్నారు. సత్తెనపల్లి ఎంఎ డిఒ కార్యాలయంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ జీవి సత్యనారాయణ మాట్లాడారు. ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన లో భాగంగా మండల స్థాయి లో, 9 థీమ్ లలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మూడేసి పంచాయతి లకు ఎంపిడిఒ, ఎంపిపి పురస్కారాలను అందజేశారు.

దేశాభివృద్ధికి మూలం గ్రామాభివృద్ధి

ప్రజాశక్తి- విజయపురిసౌత్

మాచర్ల మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భం గా అన్ని గ్రామాల అభివృద్ధిపై పంచాయతి కార్యదర్శులకు, సర్పంచులకు సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామాభివృద్ధిలో మొదటి స్థానం సాధించిన కొత్తపల్లి సర్పంచ్ జయప్రకాష్‌రెడ్డి, పంచాయతి కార్యదర్శి సుజాత, రెండవ స్థానం సాధించిన తాళ్లపల్లి సర్పంచ్ గాలయ్య, పంచాయతి కార్యదర్శి వెంకట్రామయ్య, మూడవ స్థానం సాధించిన నాగులవారం సర్పంచ్ వెంకట్రావమ్మా వెంక టేశ్వరరెడ్డి, పంచాయతి కార్యదర్శి దస్తగిరిలకు సర్టిఫికెట్ లను మండల పరిషత్ అధ్యక్షులు బూడిద శ్రీనివాసరావు , మండల పరిషత్ అబివృద్ధి అధికారి కోటేశ్వరరావు ,జెడ్పీటీసీ మల్లుస్వామి అందజేశారు.

ఉత్తమ పంచాయతిగా చీకటీగలపాలెం

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని చీకటీగలపాలెంను ఉత్తమ గ్రామ పంచాయితిగా ఎన్నికైనట్లు ఎంపిడిఒ కె.ఎం నాథ్ తెలిపారు. జాతీయ పంచాయితిరాజ్ దినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఒ మాట్లాడుతూ చీకటీగలపాలెం పంచాయితి ఉత్తమ గ్రామపంచాయతి ప్రథమ స్థానంలో అవార్డు పొందిందని అన్నారు.చాట్రగడ్డ పాడు పంచాయితి ద్వితీయ స్థానంలో నిలిచిందని చెప్పారు. ఈ సందర్భంగా చీకటీగల పాలెం సర్పంచ్ బొబ్బ విజయమ్మ కోటిరెడ్డి, చాట్రగడ్డ పాడు సర్పంచులకు ఎంపిడిఒ, ఈవో అండ్ పి ఆర్ డి చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. గ్రామపంచాయతీలను శుభ్రంగా ఉంచడం, ప్రజలకు మౌలిక వసతుల కల్పన, సేవా కార్యక్రమాలను గుర్తించి ప్రభుత్వం ఈ అవార్డులను ప్రదానం చేసినట్లు చెప్పారు.

సత్తెనపల్లి ఎంపిడిఒ కార్యాలయంలో..

మాచర్ల మండల పరిషత్ కార్యాలయంలో..

వినుకొండ మండల పరిషత్ కార్యాలయంలో..

దావులూరు నాగేశ్వరరావుకు సిఐటియు నివాళి

ప్రజాశక్తి-నాదెండ్ల

దావులూరు నాగేశ్వరరావు (55) మృతి సిఐటియుకు తీరని లోటు అని పల్నాడు జిల్లా సిఐ టియు ఉపాధ్యక్షులు పేరుబోయిన వెంకటేశ్వర్లు సోమవారం అన్నారు. స్వగ్రామం నాదెండ్లలో ఆయన ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. సిఐటియుకు అను బంధంగా పని చేస్తున్న యూనైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ స భ్యులుగా సుమారు పది సంవత్సరాల నుంచి ఆయన కొన సాగుతున్నట్లు చెప్పారు. నాగేశ్వరావు మృతికి తీవ్ర సంతాపం తెలియజేసి, వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. సోమవారం సాయంత్రం అంత్య క్రియలు జరిగాయి. యూనియన్ కార్యదర్శి కొర్రపాటి కష్ణ, యూనియన్ సభ్యులు అశోక్ వర్మ కోటేశ్వరరావు ఏసోబు లాసారు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలను నిర్మించాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి-దాచేపల్లి

దాచేపల్లి నగర పం చాయతిలోని దుర్గ భవాని కాలనీ ,నూతనంగా నిర్మిత మైన జగనన్న కాలనీలో ప్రాథ మిక పాఠశాల నిర్మించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం నగర పంచాయతి కమిషనర్‌కు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ దాచేపల్లి మండల కమిటీ వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్, విద్యాశాఖకు పాఠశాల నిర్మాణం గురించి నివేదిక ఇస్తామని తెలిపారు.

'టిడిపి నేతల వెన్ను పోటు రాజకీయాలు'

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి ప్రత్యక్షంగా,పరోక్షంగా అనేక ఇబ్బందులు పడిన కోడెల కుటుంబానికి నేడు పల్నాడు జిల్లా టిడిపి నేతలు వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ కోడెల శివరాం హెచ్చరించారు. ఇటీవల పార్టీ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు ను విస్మరించారని, కార్యకర్తలకు ఏ విధమైన సంకేతాలు ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు సోమవారం సత్తెనపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివరాం మాట్లాడుతూ తనకు తండ్రి స్థానం లో నిలబడ్డ అధినేత చంద్రబాబు నాయుడు పల్నాడులో జరుగుతున్న రాజకీయ పరిణామాలను కూలంకుషంగా పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నట్లు శివరాం తెలిపారు. కన్నా లక్ష్మీనారాయణ అప్పట్లో కోడెల కుటుంబాన్ని, ఇబ్బం దులకు గురి చేశారనీ రాజకీయ సమీకరణాల దృష్ట్యా నేడు తెలుగుదేశం పార్టీలో చేరిన కన్నా, కోడెల కు సరైన గౌరవం ఇచ్చి ఉంటే బాగుండేదన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన పెంచండి

ప్రజాశక్తి-నరసరావుపేట

అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవం సందర్భంగా సోమవారంకలెక్టర్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన చిరుధాన్యాల మహోత్సవ స్టాల్ ను జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ప్రారంభించారు. స్టాళ్లు పరిశీలించిన అనంతరం ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూచనల మేరకు స్టాల్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రధాన కార్యదర్శి ఎప్పుడు చిరుధాన్యాలపై అవగాహన కల్పిస్తూ ఉంటారని అన్నారు. చిరు(మిల్లెట్స్) ధాన్యాలను పెంపొందించే చర్యలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలలో జరిగే కార్యక్రమాలలో చిరుధాన్యాలతో చేసే ఉత్పత్తులను అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తద్వారా చిరుధాన్యాల ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. చిరుధాన్యాలతో పాటు ప్రకతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను ప్రదర్శనశాలలో ఉంచడం జరిగిందని ఆయన అన్నారు. రానున్న రోజులలో 24/7 గంటలు పనిచేసే విధంగా చిరుధాన్యాలు, ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను అందుబాటులో ఉంచే విధంగా కలెక్టరేట్ ప్రాంగణం వద్ద స్టాల్ ను ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర ఏ. శ్యాంప్రసాద్, డి ఆర్ డి ఏ పి డి బాలు నాయక్, ప్రకతి వ్యవసాయ అధికారి అమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

సరుకుల నాణ్యతకు ప్రాధాన్యమివ్వండి : ఎస్పీ

ప్రజాశక్తి-నరసరావుపేట

సరుకుల నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో పోలీస్ సిబ్బంది సౌకర్యార్థం ఏర్పాటు చేసిన నిత్యావసర వస్తువుల క్యాంటీన్ ను సోమవారం ఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అత్యంత నాణ్యత ప్రమాణాలు కలిగిన నిత్యావసర వస్తువులను/సరుకులను పోలీస్ సిబ్బందికి రాయితీపై అందించడమే ఈ క్యాంటీన్ ప్రారంభించిన ముఖ్య ఉద్దేశ్యమన్నారు. నూతన జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది సౌకర్యాల లేమితో ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు ఈ రాయితీ క్యాంటీన్ ప్రారంభించామన్నారు. ఈ క్యాంటీన్ లో నిత్యావసరాలతో పాటు ఎలెక్ట్రానిక్ ఉపకరణాలు,ట్రావెల్ బ్యాగులు ఇతర వస్తువులు అందుబాటులో ఉంటాయన్నారు. పోలీస్ సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన క్యాంటీన్ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

క్యాంటీన్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ రవి శంకర్ రెడ్డి

చంద్రబాబు పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

ప్రజాశక్తి-పెదకూరపాడు

టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు మంగళవారం అమరావతిలో పర్యటనకు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు విస్తృత ఏర్పాట్లు చేశాయి. నియోజకవర్గంలోని బెల్లంకొండ, అచ్చంపేట, క్రోసూర్, పెదకూరపాడు, అమరావతి మండలంలోని మహిళా నేతలు ఇంటింటికి తిరిగి బహిరంగ సభకు ఆహ్వానిస్తున్నారు. అమరావతిలోని విజయవాడ రోడ్ లోని పెట్రోల్ బంక్ వద్ద నుండి భారీ స్వాగత ఏర్పాట్లు చేపట్టారు. అమరావతిని పసుపు తోరణాలతో నింపారు. అక్కడ నుండే రోడ్ షో బాబు నిర్వహిస్తారు. అమరావతి, ధరణి కోటలో ఆరుడోంకల జంక్షన్ వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం లో పాల్గొంటారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ మాట్లాడుతూ చంద్రబాబు రాక కోసం నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. భారీ సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

పోటీ ఫ్లెక్సీలు తొలగించండి

వైసీపీ ఏర్పాటు చేసిన పోటీ ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ డిమాండ్ చేశారు. పోటీ ఫ్లెక్సీలను తొలగించాలని కోరుతూ టిడిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు. ధర్నా నిర్వహించారు. శ్రీధర్ మాట్లాడుతూ వైసిపి రెచ్చగొట్టే ధోరణి ప్రవర్తిస్తుందన్నారు. ఇటువంటి చర్యలకు పోలీసులు అడ్డుకోవాలన్నారు. రోడ్ షో, బహిరంగ సభకు పోలీసుల రక్షణ సహకారం రాజ్యాంగం ప్రకారం కల్పించాలన్నారు. పోటీ ఫ్లెక్సీలను తొలగిస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

బాధిత కుటుంబానికి నగదు, నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-రొంపిచర్ల : మండల కేంద్రమైన రొంపిచర్లలో సోమవారం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. స్థానిక శివాలయం కాలనీలో రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న ముక్కడాల నాగేశ్వరరావు ఇంటిని పరిశీలించారు. బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలకు దెబ్బతిన్న బాధిత కుటుంబాలను ప్రభుత్వం తప్పకుండా ఆదుకొంటుందని, హౌసింగ్ స్కీమ్ కింద నూతనంగా ఇళ్లు కట్టుకోవడానికి ఉత్తర్వులు జారీ చేస్తామని అన్నారు. దీనిపై రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల అధికారులు నివేదిక తయారుచేసి పంపాలని ఆదేశించారు. అనంతరం బాధిత కుటుంబానికి రు. 15వేల రూపాయల నగదు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పిల్లి ఓబుల్ రెడ్డి, తహశీల్దార్ జి.అంకారావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పచ్చవ రవీంద్రబాబు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామ పంచాయతీరాజ్ దినోత్సవం

పలు పంచాయతీలకు అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి - పెదనందిపాడు

పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా పెదనందిపాడు సచివాలయం-2లో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షురాలుగా పెదనందిపాడు ఉప ఎంపీపీ షేక్ ఖాశింబి వ్యవహరించారు. పంచాయతీ కార్యదర్శి బి శ్రీనివాసరావు మాట్లాడుతూ వికేంద్రీకత పరిపాలనలోని ఆవశ్యకతను తెలియజేశారు. ఈ సందర్భంగా మధ్యప్రదేశ్‌లోని రేరా గ్రామ పంచాయతీలో జాతీయ స్థాయిలో నిర్వహించబడుతున్న పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలను ప్రత్యక్ష ప్రసారంలో చూపించారు. ఈ కార్యక్రమంలో పెదనందిపాడు సచివాలయం-2 కార్యదర్శి ఆరె పృథ్వి, పెదనందిపాడు సర్పంచ్ దాసరి పద్మారావు, ఉప సర్పంచ్ డి. రాంబాబు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు. **కొల్లిపర:** మండలంలోని కుంచవరం, అత్తోట, బొమ్మ వాణిపాలెం పంచాయతీలు జాతీయ పంచాయతీ అవార్డుకు జిల్లా స్థాయిలో ఎంపిక కావడం మన మండలానికి గర్వకారణమని ఎంపీడీవో పి.శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఆయా గ్రామాల సర్పంచులు వరికూటి శ్రీనివాసరావు, దేశ బోయిన నాగపుణేశ్వరరావు, కొల్లి శ్రీలక్ష్మిలు కలెక్టరేట్లో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారన్నారు

మేడికొండూరు : ప్రభుత్వం గ్రామ పంచాయితీల పరిధిలో నిర్ణయించిన 9 అంశాలకు, మేడికొండూరు మండలంలోని 8 గ్రామ పంచాయతీలకు అవార్డులు లభించాయి. భీమినేనివారిపాలెం, డోకిపర్రు, జంగంగుంట్లపాలెం, మేడికొండూరు, పాలడుగు, పేరేచేర్ల, సిరిపురం, వరగాని గ్రామ పంచాయతీలకు పంచాయతీ అవార్డులు ఆయా గ్రామ పంచాయతీ సర్పంచులకు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నవ స్వప్న , జడ్పిటిసి కందుల సిద్ధయ్య, ఎంపిడిఓ శోభారాణి , యుఓపిఆర్డి పి రవి కుమార్, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తుళ్లూరు:క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతిగా నెక్కల్లు ఎంపికయ్యింది. జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవంను పురస్కరించుకొని సోమవారం పలు అంశాలపై ప్రతిభ కనబరిచిన పంచాయతీ లకు అవార్డులను ఎండివో అడిగోపుల శ్రీనివాసరావు అందజేశారు. చైల్డ్, ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయితీలుగా అబ్బరాజుపాలెం, మల్కాపురం, గుడ్ గవర్నెన్స్ గా పెదపరిమి పంచాయితీలకు ఎండివో సంబంధిత కార్యదర్శులకు అవార్డులు అందుకున్నారు. ఇంఛార్జ్ ఈవోపిఆర్‌డి బి. సాంబిరెడ్డి అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ డీ ఈవోలు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ నుండి అవార్డును అందుకుంటున్న అత్తోట సర్పంచ్

పెదనందిపాడు

మేడికొండూరు

తుళ్లూరు

వినికిడి యంత్రాలను అందజేస్తున్న జె.సుబ్బారావు

వినికిడి యంత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - చేబ్రోలు : స్థానిక కొత్తపేటలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో "భవిత" (ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల విద్య వనరుల కేంద్రం) సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉచిత ఉపకరణముల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. పుట్టుకతో పూర్తిగా వినపడని, మాట లోపం కలిగిన ముగ్గురు విద్యార్థులకు వినికిడి యంత్రాలను మండల విద్యాశాఖాధికారి జె.సుబ్బారావు విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి భవిత కేంద్రంలో అందిస్తున్నటువంటి సేవలను (ఫీజియోథెరపీ ,స్పీచ్ థెరపీ, ప్రత్యేక విద్య మొదలైనవి) తల్లి తండ్రులు సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జె.సుబ్బారావు, కొత్తపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వినోదుకుమార్,భవిత కేంద్రంలోని ఉపాధ్యాయులు జి.అనురాధ, జి.రాజేష్, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న తోకల రాజవర్ధన్

గుండెపోటుతో వైసిపి నాయకులు శ్రీనివాసరావు మృతి

ప్రజాశక్తి - తుళ్లూరు: వైసిపి ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు, బోరుపాలెం గ్రామానికి చెందిన తురకా శ్రీనివాసరావు సోమవారం తెల్లవారు జామున గుండెపోటుతో మరణించారు. శ్రీనివాసరావు మృతదేహాన్ని తాడికొండ నియోజక వర్గ వైసిపి సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. తాడికొండ నియోజక వర్గ టిడిపి నాయకులు తోకల రాజవర్ధన్ శీనివాసరావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. శ్రీనివాసరావు మృతి బాధాకరమన్నారు.శ్రీనివాసరావుఅంత్యక్రియల్లో పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఎస్‌కె. మౌలాబి

ఐదుగురు విద్యార్థులకు ఎన్‌సిసి అవార్డులు

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎన్‌సిసి అవార్డులకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని ఎస్.కె మౌలాబి సోమవారం వెల్లడించారు. అవార్డులకు ఎంపికైన వారిలో పాలపర్తి లక్ష్మీ పద్మావతి బెస్ట్ క్యాడెట్‌గా కూడా ఎంపికైనట్లు చెప్పారు. ఎం.యోచన, పి.లక్ష్మీ పద్మావతి, పి ధర్మ తేజ, ఆర్.చింటూ నాయక్‌లు అవార్డులకు ఎంపికైన వారిలో ఉన్నారు. వరుసగా మూడో ఏడాది పాఠశాల విద్యార్థులకు బెస్ట్ అవార్డు రావడం విశేషంగా చెప్పారు. అవార్డులకు ఎంపికైన విద్యార్థులకు ఒకొక్కరికి రూ.6వేలు చొప్పున పారితోషకం లభిస్తుందని, అలాగే బెస్ట్ క్యాడెట్‌కు అదనంగా మరో రూ.3500ల ఉపకార వేతనం లభిస్తుందన్నారు. ఎంపికైన విద్యార్థులు గుంటూరులో గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్ఎన్ చంద్రశేఖర్ నుంచి మొమెంటోలను అందుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో 22 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఉమాశంకర్ పాల్గొన్నారు.

భవనం పైనుండి పడి కార్మికుడు మృతి

వై.బుల్లయ్య(ఫైల్)

ప్రజాశక్తి -మంగళగిరి:పట్టణంలోని పాత మంగళగిరికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు వై.బుల్లియ్య గురువారం పట్టణంలో పని చేస్తూ భవనం పైనుండి పడిపోయాడు. విజయవాడ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. బుల్లియ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. బుల్లియ్య భవన నిర్మాణ రంగ సంఘంలో పనిచేస్తూ ఉన్నారు. పట్టణ భవన నిర్మాణ రంగ సంఘం అధ్యక్ష కార్యదర్శులు టి శ్రీనివాసరావు, షేక్ జానీ భాష, పట్టణ కమిటీ సభ్యులు బి వెంకటేశ్వరరావు, ఎం శివారెడ్డి, డి శ్రీనివాసరావు, ఏ నాగేశ్వరావు, జి శేషయ్యలు బుల్లియ్య మృతికి సంతాపం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పసుపు పంటకు మద్దతు ధర కోసం వినతి

యార్డులో నిరసన తెలుపుతున్న నాయకులు

ప్రజాశక్తి -దుగ్గిరాల : మండల తెలుగు రైతు ఆధ్వర్యంలో సోమవారం యార్డును సందర్శించి యార్డ్ సెలక్షన్ ట్రేడ్ సెక్రెటరీ ఎన్ శ్రీనివాసరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమే 10వ తేదీ లోపు పసుపుకు రూ.10వేలు మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించకపోతే నిరాహార దీక్షలు చేస్తామని దుగ్గిరాల మండలం తెలుగు రైతులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రైతు భరోసా కేంద్రాల్లో రికార్డు చేసిన వారి పసుపును మాత్రమే కొంటామంటున్నారని,.కౌలు రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే మద్దతు ధర ప్రకటించి రైతులని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కేశంనేని శ్రీఅనిత వి. శ్రీకృష్ణ ప్రసాద్,వి. శ్రీనివాసరావు, కె.దేవదాసు, వి.సుధాకర్‌నాయుడు, బాబురావు, షేక్ బాషా , నందిపాటి జోగారావు పాల్గొన్నారు.

వన్‌స్టాప్ సెంటర్‌ను సందర్శించిన సివిల్ జడ్జి రత్నకుమార్

ప్రజాశక్తి-గుంటూరు లీగల్: గుంటూరు మహిళా ప్రాంగణంలోని వన్‌స్టాప్ సెంటర్‌ను సోమవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.రత్నకుమార్ సందర్శించారు. అక్కడున్న బాదితులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారికి కావాల్సిన న్యాయపరమైన సలహాలు ఇచ్చి అవసరమైతే న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. వన్‌స్టాప్ సెంటర్ రికార్డులను పరిశీలించారు. అక్కడే ఉన్న సదార్ హోంలో ఉన్న బాదితులను పరామర్శించారు. వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో న్యాయసేవాధికార సంస్థ ప్యానల్ అడ్వకేట్ కట్టా కాళిదాసు, వన్‌స్టాప్ సెంటర్ లీగల్ కౌన్సిలర్ విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులతో మాట్లాడుతున్న జడ్జి రత్నకుమార్

పాదచార్లకు మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎస్ఎస్ చెంగయ్య.

షంషేర్‌ఖాన్‌కు నివాళి

ప్రజాశక్తి-మంగళగిరి

పేద ప్రజల పక్షాన నిలబడి చివరిదాకా పోరాడిన వ్యక్తి షంషేర్ ఖాన్ అని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య అన్నారు. సోమవారం సిపిఎం పట్టణ నాయకులు షంషేర్ ఖాన్ 7వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ సెంటర్లో సిపిఎం పట్టణ కమిటీ, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పాదాచార్లకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షంషేర్ ఖాన్ పట్టణంలో వివిధ ప్రాంతాల్లో పేదల కాలనీలో ఏర్పడటానికి చేసిన కృషి మరువలేనిది అని అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ ఆవాజ్ ఆధ్వర్యంలో మైనార్టీల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన వ్యక్తి షంషేర్ ఖాన్ అని అన్నారు. ఖాన్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, ఎం బాలాజీ, రైతు సంఘం నాయకులు గైర్బోయిన నాగేశ్వరావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు అన్వర్ ఖాన్, అజీమ్ ఖాన్, హనిప్, తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

చెన్నం పాపారావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

సీపీఎం కాజా గ్రామ నాయకులు, మాజీ సర్పంచ్ చెన్నం పాపారావు రెండో వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. సర్పంచ్‌గా అందించిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భీమిరెడ్డి కోటేశ్వరి; ఈదా ప్రతాపరెడ్డి, ఆళ్ల సాంబిరెడ్డి, లక్ష్మారెడ్డి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కిషోర్‌కుమార్‌ను సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

పౌరాణిక నాటక కళాకారుడు కిషోర్ కుమార్‌కు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌టిఆర్ శకపురుషుని శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్లో సోమవారం ఎన్‌టిఆర్ నటించిన సవతికొడుకు చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. రోజుకొక కళాకారులను సత్కరించే కార్యక్రమంలో పట్టణానికి చెందిన ప్రముఖ పౌరాణిక నాటక కళాకారుడు మండల కిషోర్ కుమార్‌ను పార్టీ నాయకులు అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, చాట్రగడ్డ ఆంజనేయులు, చిలకా ప్రసాద్, తరణి హేమంత్ కుమార్, రెడ్డి ఉమామహేశ్వరరావులు ఎన్‌టిఆర్ జ్ఞాపికను అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు. థియేటర్ కమిటీ సభ్యులు డాక్టర్ ఎ.మల్లేశ్వరరావు, ఈ. శ్రీనివాసరావు, ఎం వెంకట్, జి.ప్రసాద్, డి. నరసయ్య, ఎన్. శ్రీనివాసరావు పాల్గొన్నారు

సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చి సమస్యను వివరిస్తున్న రైతు సంఘం నాయకులు

పసుపు, జొన్న, మొక్కజొన్నను ప్రభుత్వమే కొనాలి

సబ్‌కలెక్టర్‌కు రైతు సంఘం వినతి

ప్రజాశక్తి - తెనాలి

పసుపు, జొన్న, మొక్కజొన్న పంటలను ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములక శివసాంబిరెడ్డి కోరారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మకు రైతు సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధరలు ప్రకటించినా ఆ మేరకు పంట కొనుగోలు చేయడం లేదని అన్నారు. 2021లో పసుపు క్వింటాళ్‌కు రూ.6850 మద్దతు ధరగా ప్రభుత్వం ప్రకటించినా రైతుల నుంచి దళారులు కేవలం రూ.4000-4,500కు మించి కొనడం లేదన్నారు. జొన్న, మొక్కజొన్న విక్రయాల్లోనూ రైతులు ఇదేవిధంగా నష్టపోతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో పంటలను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తెనాలి-రేపల్లె రైలుమార్గంలో చినరావూరు-జంపని మధ్యగల లెవెల్ క్రాసింగ్ మూసివేతతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఆ గేటును తక్షణమే తెరిపించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రైతు సంఘం నాయకులు ఎం.సాంబశివరావు,టి.వెంకటేశ్వర్లు, షేక్ హుస్సేన్ వలి, పి.జోనేష్ పాల్గొన్నారు.

73వ రాజ్యాంగ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాస్

ప్రజాశక్తి-గుంటూరు

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా 73వ రాజ్యాంగ చట్టంలోని అంశాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్రికరణశుద్ధిగా అమలు చేయాలని పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థలకు రాజ్యాంగబద్ధత కల్పిస్తూ, అధికార వికేంద్రీకరణ, స్థానిక పరిపాలన పటిష్టపరచాలనే లక్ష్యంతో 73వ రాజ్యాంగ చట్టం తీసుకొచ్చి 30 ఏళ్లు గడిచినా నేటి వరకూ చట్టం లక్ష్యం నెరవేరలేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా వికేంద్రీకరణ లక్ష్యంగా తీసుకొచ్చిన గ్రామ సచివాలయాల వ్యవస్థను పంచాయతీలకు సమాంతర వ్యవస్థగా నడపటం వల్ల 73వ రాజ్యాంగ చట్టం లక్ష్యానికి విఘాతం కలుగుతోందని, అందువల్ల పంచాయతీలలో సచివాలయ వ్యవస్థను సమ్మిళితం చేసి, గ్రామ పరిపాలన వ్యవస్థను పటిష్ట పరిచాలని కోరారు. చట్టంలోని 11వ షెడ్యూల్‌లో నిర్దేశించిన 29 అంశాలను పంచాయతీరాజ్ సంస్థల పరిధిలోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఉద్యోగుల పట్ల వివక్షతగా ఉన్న ప్రభుత్వ నిబంధనను సవరించి, స్థానిక సంస్థల ఉద్యోగులకు, ప్రభుత్వ ఉద్యోగులకు మధ్య ఉన్న తారతమ్యాలను తొలగించాలని కోరారు.

ముగిసిన ఎస్ఆర్ఎం కల్చరల్ ఫెస్ట్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఈ నెల 22న ప్రారంభమైన 'జాతీయస్థాయి సాంస్కృతిక కళా ఉత్సవం' (కల్చరల్ ఫెస్ట్) సోమవారం సాయంత్రం ముగిసింది. మూడ్రోజులపాటు జరిగిన ఫెస్ట్‌లో విద్యార్థులు, యూనివర్సిటీ ప్రొఫెసర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంగీత, నృత్య, కళా వేడుకల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. 22న ఉదయం 9.30 గంటలకు యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ మనోజ్ కుమార్ అరోరా, ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.నారాయణరావు, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ప్రేమ్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ఫెస్ట్‌ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు సింగింగ్, డ్యాన్స్, ఫొటోగ్రఫీ, స్టోరీ రైటింగ్, షార్ట్‌ఫిల్మ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు వీసీ ప్రొఫెసర్ మనోజ్‌కుమార్ అరోరా బహుమతులు ప్రదానం చేశారు.

కేరింతలు కొడుతున్న విద్యార్థులు

కేరింతలతో హోరెత్తిన అర్మాన్ మాలిక్ స్టేజి షో

కల్చరల్ ఫెస్ట్‌లో భాగంగా ఆదివారం రాత్రి వర్సిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రఖ్యాత పాప్ సింగర్ అర్మాన్ మాలిక్ స్టేజి షో విద్యార్థుల కేరింతలతో హోరెత్తించింది. తెలుగు, హిందీ భాషల్లో ఆయన దాదాపు గంటన్నరపాటు పాడిన సినీ పాటలు విద్యార్థులను ఉర్రూతలూగించాయి.

మోడీ కబంధ హస్తాల నుండి దేశాన్ని కాపాడదాం

- ప్రచార భేరీలో సిపిఎం, సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శులు గుంటూరు విజయ్‌కుమార్, మారుతి వరప్రసాద్
- నేడు చిలకలూరిపేటలో, రేపు పిడుగురాళ్లలో 28న సత్తెనపల్లిలో బహిరంగ సభల జయప్రదానికి పిలుపు

సత్తెనపల్లి ప్రచారం లో మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి - సత్తెనపల్లి

బిజెపి, ప్రధాని నరేంద్ర మోడీ కబంధస్థాలం నుండి దేశాన్ని కాపాడుకుందామని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ అన్నారు. సిపిఎం, సిపిఐ కొద్దిరోజులుగా నిర్వహిస్తున్న ప్రచారభేరిలో భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ మోడీ నిరంకుశ విధానాలను వ్యతిరేకిస్తూ చేపట్టిన ప్రచారం ముగింపు సందర్భంగా ఈనెల 28న స్థానిక తాలూకా సెంటర్లో బహిరంగ సభ ఉంటుందని, ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సభకు ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ పి.మధు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ హాజరవుతారని అన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల, సిపిఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రజలపై కేంద్ర ప్రభుత్వం ఎడాపెడా మోపుతున్న భారాలపై ప్రతిఒక్కరు తమ నిరసనను తెలపాలని, పోరాటాల్లో కలిసి రావాలని కోరారు. ప్రచారంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు, నాయకులు ఎ.వీరబ్రహ్మం, ఎం.జగన్నాథరావు, ఎ.ప్రసాదరావు, జి.ఉమశ్రీ, జి.మల్లేశ్వరి, ఎ.వెంకటనారాయణ, డి.వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు ఇర్మియా పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ పట్టణం, మండలంలోని గ్రామాల్లో ప్రచారం చేపట్టగా సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడారు. రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామని హామీనిచ్చిన మోడీ వాటిని పూర్తిగా విస్మరించారని, పైగా ఎరువులపై సబ్సిడీలు ఎత్తేశారని విమర్శించారు. ఈ నేపథ్యంలో రైతులు సంక్షోభంలో చిక్కుకుని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. నిత్యావసరాల ధరలు భారీగా పెరుగుతున్నా పట్టించుకోవడం లేదని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, నల్లదనం వెలికితీత తదితర హామీలూ నీటిమూటలయ్యాయని ఎద్దేవ చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకుండా మోసం చేశారని, రాజధాని నిర్మాణానికి నిధులివ్వకుండా నమ్మక ద్రోహం చేశారని విమర్శించారు. అనంతరం సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బి.శ్రీనివాసరావు, నాయకులు యు.రాము, సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. బి.సాగర్, పి.వెంకటేశ్వర్లు, ఎ.పవన్ కుమార్, ఆర్.వందనం, పి.మార్కు, ఎస్.సాంబయ్య, మస్తాన్, మల్లికార్జున, బాజీ, బుజ్జి ముని వెంకటేశ్వర్లు, రంజాన్ బి, తిరుమల లక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

దేశంలో ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, దాన్ని కాపాడుకోవటానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, సిపిఐ ఏరియా కార్యదర్శి ఎన్.సుబ్బాయమ్మ అన్నారు. ప్రచారభేరిలో భాగంగా పట్టణంలోని ఎన్ఆర్‌టి సెంటర్ అల్లూరి సీతారామరాజు విగ్రహం నుండి చౌత్రాసెంటర్, మెయిన్ రోడ్డు, గడియార స్తంభం వరకు ప్రచారం నిర్వహించారు. రాధాకృష్ణ, సుబ్బాయమ్మ మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఇతర నిత్యావసర ధరలను విపరీతంగా పెంచారని, ప్రశ్నించిన వారిని అణచివేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. అనేక త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్ర్యం నేడు ప్రమాదంలో పడిందని, దాన్ని కాపాడుకోవానికి జాతీయోద్యమ స్ఫూర్తితో ఉద్యమించాల్సిన అవసరం ఉందని చెప్పారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు కళామందిర్ సెంటర్‌లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ పట్టణ కార్యదర్శులు పి.వెంకటేశ్వర్లు, పి.రామారావు, నాయకులు ఇ.బాబురావు, సిహెచ్.నిర్మల, ఎస్.బాబు, ఎం.విల్సన్, సిద్ధు, నభిత, బి.రామ కృష్ణ, బి.భగత్‌సింగ్, సిహెచ్.నాగేశ్వరరావు, లలితకుమారి, శివలీల, నరసమ్మ పాల్గొన్నారు.

వినుకొండ, చిలకలూరిపేట, పిడుగురాళ్లలో ప్రచారం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ, సంద్రపాలెం, ఆదర్శనగర్, మండలంలోని జానపాడు, గుత్తికొండ, జూలకల్లు, పందిటి వారిపాలెం తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శులు జై కృష్ణ నాయక్, టి.శ్రీనివాసరావు మాట్లాడారు. ప్రచార భేరీలో భాగంగా ఈనెల 26వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు పిడుగురాళ్ల పట్టణంలో ఐలాండ్ సెంటర్లో బహిరంగ సభ ఉంటుందని, ప్రజలంతా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు షేక్ బాబు, రామకృష్ణ, ఎం.జయరాజు, ఐజాక్, సరస్వతి, జగన్నాథం, వెంకయ్య, సిహెచ్.ఆంజనేయులు పాల్గొన్నారు.

మూల్యాంకన కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం జరుగుతున్న స్థానిక స్టాల్ బాలికల హైస్కూల్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి సోమవారం సందర్శించారు. జవాబు పత్రాలను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు మూల్యాంకనం చేస్తున్న గదులను పరిశీలించి గాలి, వెలుతురు ఉండేటట్లు చూడాలన్నారు. అవసరమైన పక్షంలో వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకొని కూలర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి శైలజను ఆదేశించారు. మూల్యాంకన కేంద్రంలో వసతులు ఎలా వున్నాయని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మూల్యాంకనం విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు మరుగుదొడ్ల సౌలభ్యంపై ఆరాతీశారు. మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, తాగునీటి వసతి అందుబాటులో ఉండేటట్లు చూడాలన్నారు. 26వ తేది వరకు జరగనున్న మూల్యాంకన ప్రక్రియ సజావుగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో డిఇఒతోపాటు అసిస్టెంట్ గవర్నమెంట్ ఎగ్జామినర్ వెంకటరెడ్డి, డిప్యూటీ డిఇఒ సుధాకర్‌రెడ్డి, ఉర్దూ డిప్యూటీ డిఐ ఖాసిం పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న కలెక్టర్